క్లుప్తంగా

విజయగణపతికి పూజలు



స్వామివారికి హారతిస్తున్న అర్చకుడు

శ్రీకాకుళం కల్చరల్: నగరంలోని పాలకొండ రోడ్డులో ఉన్న విజయగణపతి ఆలయంలో మంగళవారం సందర్భంగా స్వామివారికి ప్రత్యేక పూజలు, అభిషేకాలు జరిగాయి. అర్చకులు పెంట శ్రీధర్‌శర్మ, సూర్యనగేష్‌శర్మల ఆధ్వర్యంలో స్వామివారిని ప్రత్యేకంగా అలంకరించారు. స్వామివారిని అధిక సంఖ్యలో భక్తులు దర్శించుకున్నారు.

19న కౌన్సెలింగ్

ఎచ్చెర్ల క్యాంపస్: ఎచ్చెర్ల అంబేడ్కర్ బాలికల గురుకుల పాఠశాలలో ఐదో తరగతి మిగులు సీట్ల ప్రవేశానికి ఈ నెల 19న కౌన్సెలింగ్ నిర్వహించనున్నట్లు ప్రిన్సిపాల్ బి.లక్ష్మి మంగళవారం తెలిపారు. ప్రవేశాల కౌన్సెలింగ్ పెద్దపాడు బాలికల గురుకుల పాఠశాలలో నిర్వహించనున్నట్లు చెప్పారు. గతంలో సీటు రాని విద్యార్థినులు ఈ అవకాశం సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

రామోత్సవాలకు రథోత్సవం



రథోత్సవం నిర్వహిస్తున్న దృశ్యం

శ్రీకాకుళం కల్చరల్: పట్టణంలోని హౌసింగ్ బోర్డు కాలనీలో ఉన్న సత్యం, శివం, సుందరం మందిరంలో బుధవారం రామోత్సవాలు నిర్వహించేందుకు సీతారాముల విగ్రహాలకు రథోత్సవాన్ని మంగళవారం నిర్వహించారు. రామోత్సవాలకు రావాలని కోరుతూ కాలనీలో ఇళ్లకు ఉత్సవ కమిటీ సభ్యులు వెళ్లి ఆహ్వాన పత్రికలను అందించారు. సత్యసాయి మందిరం కన్వీనర్ నాగభూషణరావు, వల్లభ, ప్రసాద్, మురళీ, చంద్రయ్య, విశ్వేశ్వరరావు, చంద్రమౌళీశ్వరరావు, మహిళలు గీత, ఇందిరా, వేణమ్మ, మోహిని, విజయ, సేవాదళ్ సభ్యులు పాల్గొన్నారు.

పరదేశమ్మ ఆలయ ప్రారంభం



ప్రత్యేక పూజల్లో పాల్గొన్న భక్తులు

ఎచ్చెర్ల క్యాంపస్: పొన్నాడ గ్రామంలో పరదేశమ్మ ఆలయాన్ని మంగళవారం ప్రారంభించారు. అమ్మవారి ప్రాణప్రతిష్టను వేద పండితులు నిర్వహించారు. అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని కుంకుమార్చనలు, ప్రత్యేక పూజలు చేశారు. అన్న సమారాధన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఏర్పాట్లను స్థానిక వైఎస్సార్ సీపీ నాయకుడు నేతింటి నీలం పర్యవేక్షించారు.

వైఎస్సార్‌సీపీ కార్యాలయం ప్రారంభం



పార్టీ కార్యాలయాన్ని ప్రారంభిస్తున్న దృశ్యం

గార: మండలంలోని కె.మత్స్యలేశం గ్రామంలో వైఎస్సార్‌సీపీ కార్యాలయాన్ని ఎంపీపీ గొండు రఘురాం, మండల పార్టీ కన్వీనరు పీస గోపిలు మంగళవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. పార్టీ బలోపేతానికి కృషిచేయాలన్నారు. స్థానిక సర్పంచ్ బి.లలిత, కెప్టెన్ ఎర్రన్న, బి.ఎర్రన్న, గుంటు రామచంద్రరావు, మీనాక్షి పాల్గొన్నారు.

ఫ్యాన్ గుర్తుకు ఓటేయండి



శ్యాంపాలెంలో ప్రచారం చేస్తున్న గజలక్ష్మి తదితరులు

శ్రీకాకుళం రూరల్: మే 13వ తేదీన జరగనున్న ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి వైఎస్సార్ సీపీ అభ్యర్థులను గెలిపించాని మంత్రి ధర్మాన ప్రసాదరావు సతీమణి గజలక్ష్మి కోరారు. శ్యామ్‌పాలెం గ్రామంలో మంగళవారం ఇంటింటా ప్రచారంలో పాల్గొన్నారు. గత ఐదేళ్లలో జరిగిన అభివృద్ధి, అమలు చేసిన సంక్షేమ పథకాలను చూసి ప్రసాదరావును గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. ఎంపీపీ అంబటి నిర్మల, జెడ్పీటీసీ సభ్యురాలు రుప్ప దివ్య, పీఏసీఎస్ అధ్యక్షుడు గొండు కృష్ణ, చల్లా రవికుమార్, రుప్ప అప్పలసూరి, అల్లు లక్ష్మీనారాయణ, ఎచ్చెర్ల శ్రీధర్ ఉన్నారు.

చంద్రబాబు జిల్లాకు చేసింది ఏమిటి?

- ఎన్నికల ప్రచారంలో మంత్రి ధర్మాన ప్రసాదరావు



ప్రసంగిస్తున్న మంత్రి ధర్మాన ప్రసాదరావు

శ్రీకాకుళం (పీఎన్‌కాలనీ): చంద్రబాబు జిల్లాకు ఏమి చేశారో చెప్పాలని వైఎస్సార్‌సీపీ శ్రీకాకుళం ఎమ్మెల్యే అభ్యర్థి, రెవెన్యూ శాఖమంత్రి ధర్మాన ప్రసాదరావు ప్రశ్నించారు. సీఎం జగన్‌మోహన్‌రెడ్డి పేదలపక్షపాతని.. చంద్రబాబు ధనవంతుల పక్షపాతన్నారు. ఈ ఇద్దరిలో ఎవర్ని ఎన్నుకుంటారో మీరే నిర్ణయించుకోండని కోరారు. వైఎస్సార్‌సీపీ పాలనలో సామాన్యులు సుఖసంతోషాలతో ఉన్నారన్నారు. సంక్షేమ పథకాలిస్తుంటే పంచేస్తున్నామని.. శ్రీలంక అయిపోద్ది, వెనుజులా అయిపోద్దని.. ఇవన్నీ పేదలకు ఇవ్వడం అవసరమా అని చంద్రబాబు చెప్పాడన్నారు. అలాంటి వ్యక్తి అధికారంలోకి వస్తే పేదలకు ఏ పథకమైనా ఇస్తారా అని ప్రశ్నించారు. శ్రీకాకుళం నగరంలో 22వ డివిజన్‌లో మడ్డివీధి, హరిజన వీధుల్లో వండాన గణపతిరావు ఆధ్వర్యంలో ఇంటింటా ప్రచార కార్యక్రమం మంగళవారం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఉద్యోగ విప్లవాన్ని సృష్టించింది సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డేనన్నారు. 40 ఏళ్ల అనుభవంలో రెండు వేలు ఉద్యోగాలు కూడా ఇవ్వలేని చంద్రబాబు 20 లక్షలు ఉద్యోగాలిస్తానంటే ప్రజలెవ్వరు నమ్మరన్నారు. దీన్ని ఎల్లో మీడియా రాతలను, అబద్ధపు ప్రచారాలనూ ఎవ్వరూ నమ్మే స్థితిలో లేరన్నారు. దీంతో చేసేదేమి లేక జగన్ ప్రభుత్వం కంటే ఎక్కువ తాను ఇస్తానని, ఆ విధంగా సంక్షేమ పథకాల అమలుకు తాను సిద్ధమేనని మాయమాటలు చెబుతున్నారన్నారు. అధికారంలోకి రాక ముందువరకు ఎన్ని కబుర్లెన్నా చంద్రబాబు చెబుతారన్నారు. వైఎస్సార్ కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో ఇళ్లు లేని వారికి ఇళ్లు ఇచ్చామని, నిలువ నీడలేనివారి నీడ కల్పించి వారి కలల సాకారానికి ప్రాధాన్యం ఇచ్చామన్నారు. శ్రీకాకుళం నియోజకవర్గంలో 20 వేల మందికి సొంత ఇళ్లు కట్టుకునేందుకు పట్టాలు ఇచ్చామని.. ఇందుకు రూ.500 కోట్లు వెచ్చించామన్నారు. ఈ ప్రభుత్వంలో భాగస్వాములుగా ఉన్నందుకు.. నా రాజకీయం జీవితానికి ఎంతో సంతృప్తిగా ఉందన్నారు. మీకు మేలు జరిగితేనే ఓటు వేయండి అని మా అధినేత ధైర్యంగా చెబుతున్నాడని ఆ మాట అనాలంటే ఎంతో ధైర్యం ఉండాలన్నారు. చంద్రబాబు ధనవంతులకు కొమ్ము కాస్తున్నారని, ప్రజాధనం దోచుకుంటారని వాళ్ల పనిలో మార్పు ఉండదని అలాంటి వారికి మనం అధికారం ఇస్తామా అని ప్రశ్నించారు. ప్రజల జీవన ప్రమాణాలు పెంచిన వైఎస్సార్ కాంగ్రెస్ ప్రభుత్వానికి రానున్న ఎన్నికల్లో పట్టం కట్టాలని పిలుపునిచ్చారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి జిల్లాను అన్నిరంగాల్లో అభివృద్ధి చేశారనానరు. మే 13వ తేదీన జరగనున్న ఎన్నికల్లో ఎమ్మెల్యేగా తనను, ఎంపీగా పేరాడ తిలక్‌ను గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు పాగోటి నాగభూషణరావు, తూర్పు కాపు కార్పొరేషన్ చైర్మన్ మామిడి శ్రీకాంత్, మున్సిపల్ మాజీ చైర్‌పర్సన్ ఎం.వి.పద్మావతి, నాయకులు సాధు వైకుంఠరావు, మడ్డి జగదీష్, ప్రతాప్, శివ, బొంతు కిరణ్ కుమార్, శేఖర్, విక్రమ్ దేవ్, జగదీష్, గవర గోవిందరావు, పతివాడ రమణమూర్తి పాల్గొన్నారు.

సీఎం జగన్‌తోనే అభివృద్ధి సాధ్యం



మాట్లాడుతున్న ఎమ్మెల్యే గొర్లె కిరణ్‌కుమార్

- ఎచ్చెర్ల ఎమ్మెల్యే గొర్లె కిరణ్‌కుమార్
- ఎన్నికల ప్రచారానికి విశేష స్పందన

జి.సిగడాం: సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డితోనే అభివృద్ధి సాధ్యమని ఎచ్చెర్ల ఎమ్మెల్యే గొర్లె కిరణ్‌కుమార్ అన్నారు. మండలంలోని జాడ, జగన్నాథవలస, వెంకయ్యపేట గ్రామాల్లో మంగళవారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. పెత్తందారుల వైపు చంద్రబాబు ఉంటే, బడుగు, బలహీన వర్గాల పక్షం జగనన్న ఉన్నారన్నారు. వచ్చే నెల 13న జరుగున్న సార్వత్రిక ఎన్నికల్లో చంద్రబాబుకు ప్రజలంతా తగిన గుణపాఠం ప్రజలు చెప్పాలని పిలుపునిచ్చారు. చంద్రబాబుకు ఓటు వేస్తే సంక్షేమ పథకాలను నిలుపుదల చేస్తారన్నారు. అదే ఓటు జగనన్నకు వేస్తే ఇంటింటికీ సంక్షేమ ఫలాలు చేరుతాయన్నారు. రానున్న ఎన్నికల్లో మండలం నుంచి అధిత్యక మోజార్టీతో గెలిపించి జగనన్నకు కానుగా ఇద్దామన్నారు. స్థానిక సర్పంచ్‌లు మామిడి శ్రీనివాసరావు, బానాన సూర్యనారాయణ, ఎంపీటీసీ పెద్ది శ్రీనివాసరావు, మండల పరిషత్ ప్రత్యేకాహ్వానితుడు మీసాల వెంకటరమణ, జెడ్పీటీసీ సభ్యుడు కాయల రమణ, పార్టీ మండల అధ్యక్షుడు బత్తుల సన్యాసిరావు, మండల బూత్ కన్వీనర్ అబోతుల జగన్నాథం, మండల వ్యవసాయ సలహా మండలి చైర్మన్ మక్క వెంకటిసాయి, పీఏసీఎస్ చైర్మన్లు ఎర్నేన ప్రకాశరావు, పల్లేడ సన్యాసిరావు, సెంట్రల్ బ్యాంక్ మాజీ డైరెక్టర్ తిరుమరెడ్డి గౌరీశంకరావు, డీసీఎంఎస్ డైరెక్టర్ నక్క ప్రసాదరావు తదితరులు పాల్గొన్నారు.

తప్పుడు ప్రచారంపై ఫిర్యాదు చేస్తాం



మాట్లాడుతున్న వైఎస్సార్‌సీపీ నాయకులు

జి.సిగడాం: రానున్న సార్వత్రిక ఎన్నికల్లో టీడీపీ, జనసేన, బీజేపీ కలిసి పోటీ చేసినా గెలవలేమనే భయంతో ఎచ్చెర్ల ఎమ్మెల్యే గొర్లె కిరణ్‌కుమార్‌పై సోషల్ మీడియాలో తప్పుడు ప్రచారాలు చేస్తున్నారని, అటువంటి వాటిపై ఎన్నికల కమిషన్‌కు ఫిర్యాదు చేస్తామని మండల పరిషత్ ప్రత్యేకాహ్వానితుడు మీసాల వెంకటరమణ, జెడ్పీటీసీ కాయల రమణ, పార్టీ మండల అధ్యక్షులు బత్తుల సన్యాసిరావు, డీసీఎంఎస్ డైరెక్టర్ నక్క ప్రసాదరావు అన్నారు. వెంకయ్యపేటలో మంగళవారం ఏర్పాటు చేసిన సమావేశంలో వీరు మాట్లాడారు. 2014, 2019 ఎన్నికల్లో కూడా ఎమ్మెల్యే కిరణ్‌కుమార్‌పై తప్పుడు కథనాలు ప్రచారం చేశారన్నారు. ఇప్పుడు కూడా సోషల్ మీడియా ద్వారా అసత్య కథనాలు ప్రచరించడం మంచి పద్ధతి కాదన్నారు. ఎన్ని తప్పుడు ప్రచారాలు చేసినా ప్రజలు నమ్మరన్నారు. ఈ ఎన్నికల్లో భారీ మెజార్టీతో కిరణ్‌కుమార్ గెలవడం తథ్యమన్నారు. మండల బూత్ కన్వీనర్ అబోతుల జగన్నాథం, జిల్లా నాయకులు పిల్లల శివకుమార్, ఎంపీటీసీ సభ్యుడు పెద్ది శ్రీనివాసరావు, కుమరాపు రామ్మూర్తి నాయుడు, పీఏసీఎస్ చైర్మన్లు ఎర్నేన ప్రకాశరావు, సర్పంచ్‌లు మామిడి శ్రీనివాసరావు, బుడారి లక్ష్మణరావు, చందక సతీష్, బానాన సూర్యనారాయణ, ధారబోయిన రెయ్యిమ్మ, టంకాల సత్యనారాయణ, వడ్డి ఆదినారాయణ, దేవిశెట్టి శ్రీనివాసరావు, కనకం తిరుపతిరావు తదితరులు పాల్గొన్నారు.

మంత్రి ధర్మాన శ్రీరామనవమి శుభాకాంక్షలు

శ్రీకాకుళం రూరల్: జిల్లా ప్రజలకు రెవెన్యూశాఖ మంత్రి ధర్మాన ప్రసాదరావు శ్రీరామ నవమి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ మేరకు మంగళవారం ఓ ప్రకటన విడుదల చేశారు. శ్రీరామ చంద్రుని ఆశీస్సులు ప్రజలందరికీ ఉండాలని ఆకాంక్షించారు.

మాజీ సర్పంచ్ మృతికి సంతాపం

గార: రామచంద్రపురం మాజీ సర్పంచ్ సాధు నూకయ్య మృతి చెందారు. సీనియర్ ప్రజాప్రతినిధిగా ఉత్తమ సేవలందించిన ఆయన పార్థివ దేహానికి పలువురు నివాళులర్పించారు. డీసీఎంఎస్ చైర్మన్ గొండు కృష్ణమూర్తి, ఎంపీపీ గొండు రఘురాం, సర్పంచ్ గొలివి వెంకటరమణమూర్తి, సీర సత్యం, సీర ప్రభాకర్‌రావు, సిమ్మ ఆదినారాయణ తదితరులు నూకయ్య కుటుంబానికి సంతాపం తెలియజేశారు.

రామాయణంపై ఆధ్యాత్మిక ప్రవచనం



శరత్‌బాబును సత్కరిస్తున్న సభ్యులు

శ్రీకాకుళం కల్చరల్: స్థానిక ఉపనిషన్మందిరంలో జరుగుతున్న శ్రీరామ వసంత నవరాత్రి ఉత్సవాలలో భాగంగా మంగళవారం విశ్వామిత్ర చరిత్రపై జంధ్యాల శరత్‌బాబు ప్రసంగించారు. రామాయణంలో విశ్వామిత్ర మహర్షి పాత్ర విశేషమైనదని అన్నారు. తనకు తానే పరివర్తన సాధించి రాజర్షి నుంచి బ్రహ్మర్షి అయ్యాడని వివరించారు. ముందుగా వక్తను మందిరం సభ్యులు సత్కరించారు. కార్యక్రమంలో ఎస్.నారాయణమూర్తి, బారువ కోమలరావు, ఎం.శ్రీనివాసరావు, పైడి హరనాథరావు, పి.పతంజలి శాస్త్రి, కామేశ్వరరావు, నిష్టల నర్సింహమూర్తి, బాబూరావు పాల్గొన్నారు.

ఉన్నత శిఖరాలను అధిరోహించాలి

టెక్కలి: విద్యార్థులు ఉన్నత శిఖరాలు అధిరోహించే విధంగా లక్ష్యాలను ఎంచుకోవాలని విశ్రాంత ప్రిన్సిపాల్ పోలీసు సూచించారు. టెక్కలి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో మంగళవారం నిర్వహించిన బీకాం విద్యార్థుల వీడ్కోలు కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా విద్యార్థులకు భవిష్యత్‌లో ఉపయోగపడే పలు సూచనలు, సలహాలు అందజేశారు. ఈ సందర్భంగా విద్యార్థుల సాంస్కృతిక ప్రదర్శనలు అలరించాయి. విశ్రాంత ప్రిన్సిపాల్ పోలీసును సిబ్బంది సన్మానించారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ టి.గోవిందమ్మ, అధ్యాపకులు కోటేశ్వరరావు, త్రినాథరావు, దుర్యోధనరావు, హేమరాజు, మల్లేశ్వరరావు, సింహాచలం ఉన్నారు.

శ్రీరామ నవమి ఉత్సవాలకు ఏర్పాట్లు



కోదండ రామాలయంలోని సీతారాముల పాలరాతి విగ్రహాలు



కోదండ రామాలయం



బలగ హరేరామ మందిరంలో ఏర్పాటు చేసిన షామియానాలు

శ్రీకాకుళం కల్చరల్: భారతీయ సంప్రదాయ పండుగల్లో ముఖ్యమైనది శ్రీరామనవమి. చైత్రశుద్ధ నవమి రోజున అన్ని రామాలయాలలో కల్యాణ వేడుకలు వైభవంగా జరుగనున్నాయి. బుధవారం జరగనున్న సీతారాముల కల్యాణ మహోత్సవానికి ఆలయాల్లో కమిటీ సభ్యులు ఏర్పాట్లు పూర్తి చేశారు. శ్రీకాకుళం పట్టణంలోని పాలకొండ రోడ్డులో ఉన్న కోదండ రామాలయంలో ఉత్సవాన్ని ఘనంగా నిర్వహించనున్నారు. శ్రీరామ జనన పారాయణ ఉంటుంది. అనంతరం సాంస్కృతిక ప్రదర్శనలో భాగంగా కనుమూజు పూర్ణచంద్రరావుచే హరికథ, 18వ తేదీ సాయంత్రం సంగీత విభావరి, 19న స్వామివారికి కల్యాణ వేడుకలు, 21న స్వామివారికి తిరువీధి, 23న శ్రీరామ పట్టాభిషేకంక, రామదర్బార్, 24న పాలికోద్వాసన, పుష్పయాగం, ద్వాదశ తిరువారాధన తో ముగుస్తాయని ఈవో గురునాథరావు తెలిపారు. అలాగే పుణ్యపువీధిలోని సీతారామచంద్రమూర్తి సమహిత సువత్సల అభయాంజనేయ స్వామి దేవాలయంలో రామోత్సవాల కోసం ఏర్పాట్లు చేశారు. 17 నుంచి 26వ తేదీ వరకు ఉత్సవాలు జరుగుతాయి. బలగలోని హరేరామ మందిరంలో కమిటీ ఆధ్వర్యంలో సీతారాముల కల్యాణోత్సవాల కోసం దంపతులతో సామూహికంగా నిర్వహించేందుకు పెద్దషామియానాలు ఏర్పాటు చేశారు. మంగువారితోట, తుమ్మావీధి, మండల వీధి, ఫాజుల్‌భాగ్‌పేట, మహాలక్ష్మీనగర్ కాలనీ, పాండురంగవీధి, దమ్మలవీధి, స్వరంగడోల వీధిలో నవమి ఉత్సవాలను వైభవంగా నిర్వహించనున్నారు. రామమందిరాలను విద్యుత్ దీపాలతో అలంకరించారు.

వైఎస్సార్‌సీపీకి అండగా ఉందాం



వేతనదారులతో మాట్లాడుతున్న రామ్‌మనోహర్‌నాయుడు

శ్రీకాకుళం రూరల్: రానున్న సార్వత్రిక ఎన్నికల్లో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులకు అండగా ఉండాలని యువ నాయకులు ధర్మాన రామ్‌మనోహర్ నాయుడు కోరారు. తండేవలస, ఎస్.ఎస్.వలస గ్రామాల్లో మంగళవారం పర్యటించి ఉపాధిహామీ వేతనదారులతో మమేకమయ్యారు. టీడీపీ నాయకులు చెప్పే మాయమాటలను నమ్మవద్దన్నారు. అర్హులందరికీ సంక్షేమ పథకాలను చేరువ చేసిన వైఎస్సార్‌సీపీకి మద్దతు తెలపాలన్నారు. ఎమ్మెల్యేగా ధర్మాన ప్రసాదరావు, ఎంపీగా పేరాడ తిలక్‌ను ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని విజ్ఞప్తి చేశారు.

సంక్షేమం, అభివృద్ధికి ఓటేయండి

- ఎచ్చెర్ల ఎమ్మెల్యే గొర్లె కిరణ్‌కుమార్



కుమ్మరి శాలివాహన సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే కిరణ్‌కుమార్

రణస్థలం: సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అందించిన సంక్షేమ పాలనకు, అభివృద్ధి పనులకు ఓటేయండని ఎచ్చెర్ల ఎమ్మెల్యే గొర్లె కిరణ్‌కుమార్ పిలుపునిచ్చారు. మండల కేంద్రంలోని దళితులు, కుమ్మరి శాలివాహన సంక్షేమ సంఘం సభ్యులతో ఆత్మీయ సమ్మేళనం వేర్వేరుగా నిర్వహించారు. ఈ సమావేశాలకు ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్యే మాట్లాడుతూ దళితులు, కుమ్మరి శాలివాహన సంఘాల అభ్యున్నతికి విశేష కృషి చేస్తామని హామీ ఇచ్చారు. కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి సహకరిస్తామన్నారు. దళితుల పింఛన్ వయోపరిమితి తగ్గేంచేలా చూడాలని వినతిపత్రం అందజేశారు. ఈ సమావేశంలో వైఎస్సార్‌సీపీ జిల్లా కార్యదర్శి పిన్నింటి సాయికుమార్, జెడ్పీటీసీ సభ్యుడు టొంపల సీతారాం, వైస్ ఎంపీపీలు రాయపురెడ్డి భుజంగరావు, మైలపల్లి కామరాజు, నాయకుడు చిల్ల వెంకటరెడ్డి, దళిత సంఘ నాయకులు నేతల కృష్ణ, బుడుమూరు యల్లారావు, జే.ఆర్.పురం, నారువ సర్పంచ్‌లు బవిరి రమణ, కాటుకుని దేవి, నాయకులు సత్యం, ఎస్.సాయి, వి.లక్ష్మణ, వి.రమేష్, రాము తదతరులు పాల్గొన్నారు.

హోమ్ ఓటింగ్ దరఖాస్తుల అందజేత



వృద్ధురాలికి దరఖాస్తు అందజేస్తున్న ఎన్నికల అధికారులు

ఎచ్చెర్ల క్యాంపస్: ఎచ్చెర్ల నియోజకవర్గంలో 309 పోలింగ్ కేంద్రాలున్నాయి. ఎచ్చెర్ల, లావేరు, రణస్థలం, జి.సిగడాం మండలాల్లోని పోలింగ్ కేంద్రాల్లో హోమ్ ఓటింగ్ జాబితా సిద్ధం చేశారు. 85 ఏళ్లు దాటినవారు, దివ్యాంగులను గుర్తించి దరఖాస్తులు ఇస్తున్నారు. పోలింగ్ కేంద్రానికి వచ్చి ఓటు వేసే అవకాశం, హోమ్ ఓటింగ్ అవకాశం రెండు అంశాల్లో ఓటర్ ఎంచుకున్న ఆప్షన్‌కు అవకాశం ఇస్తున్నారు. మే 5 నుంచి 8వ తేదీ మధ్య హోమ్ ఓటింగ్ ప్రక్రియ నిర్వహిస్తారు. దరఖాస్తులను బీఎల్‌ఓలు అందజేస్తున్నారు. బుధవారంలోగా దరఖాస్తుల పంపిణీ పూర్తికానుంది. పోస్టల్ బ్యాలెట్ కావాల్సిన వారికి వారి అంగీకారం ఆధారంగా అందజేస్తారు.

జూలై 17న శ్రీవారి మెట్ల పూజోత్సవ వేడుక

శ్రీకాకుళం కల్చరల్: తిరుమల శ్రీవారి మెట్ల పూజోత్సవ వేడుకను జూలై 17వ తేదీన దక్షిణ భారతదేశ వాట్సప్ గోవింద పాదయాత్ర బృందం ఆధ్వర్యంలో జరగనుంది. ఈ విషయాన్ని బృందం ప్రతినిధి మంగళవారం ఓ ఒక ప్రకటనలో తెలిపారు. ఏడు కొండల స్వామి, 70 మంది శ్రీవారి భక్తులు 700 కేజీల పసుపు, కుంకుమతో ఏడువేల సార్లు గోవింద నామస్మరణతో మెట్టు మెట్టుకు పసుపు, కుంకుమ పెట్టుకుంటూ పాదయాత్ర నిర్వహిస్తారన్నారు.

వలంటీర్ల రాజీనామా



రాజీనామా పత్రాలతో బొంతలకోదురు వలంటీర్లు



నినాదాలు చేస్తున్న జరజాం వలంటీర్లు

ఎచ్చెర్ల క్యాంపస్: సార్వత్రిక ఎన్నికల్లో వైఎస్సార్ సీపీని గెలిపించాలని, మళ్లీ జగన్‌మోహన్‌రెడ్డిని ముఖ్యమంత్రిని చేయాలన్న లక్ష్యంతో బొంతలకోదూరు, జరజాం గ్రామ సచివాలయ వలంటీర్లు మంగళవారం రాజీనామా చేశారు. గ్రామ సచివాలయాల్లో కార్యదర్శులకు రాజీనామా పత్రాలు అందజేశారు. ఇంటింటికీ వెళ్లి ఎన్నికల ప్రచారం నిర్వహించనున్నట్లు స్పష్టం చేశారు. సర్పంచ్ పంచిరెడ్డి రాంబాబు, ఎంపీటీసీలు మాడుగుల జగదీష్, శీరపు శ్రీరామ్మూర్తి పాల్గొన్నారు.

వైభవంగా కుతారి చండీయాత్ర

కవిటి: వింధ్యగిరిలో వెలసిన ఉత్కళాంధ్రుల ఆరాధ్యదైవం కుతారిచండీ అమ్మవారి యాత్ర మంగళవారం వైభవంగా జరిగింది. ఇందులో భాగంగా సోమవారం రాత్రి ఒడిశాకు చెందిన రాజవంశీయులు తొలిదీపాన్ని అమ్మవారి సన్నిధిలో వెలగించి యాత్రను లాంఛనంగా ప్రారంభించడం ఆనవాయితీ. అశోకాష్టమి (శ్రీరామ నవమిముందురోజు) రోజు కావడంతో యాత్ర ఒడిశా, ఆంధ్రా రాష్ట్రాలకు చెందిన పెద్దసంఖ్యలో భక్తులు అమ్మవారికి విశేష పూజలు చేశారు. ఇచ్ఛాపురం వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి పిరియా విజయ, స్థానిక పంచాయతీ వైఎస్సార్‌సీపీ నాయకులతో కలిసి అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు.

వైఎస్సార్‌సీపీని గెలిపించండి



కొయ్యాంలో ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న మాజీ ఎంపీపీ పరిమళ

ఎచ్చెర్ల క్యాంపస్: ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి వైఎస్సార్‌సీపీని గెలిపించాలని ఎచ్చెర్ల ఎమ్మెల్యే గొర్లె కిరణ్‌కుమార్ సతీమణి, రణస్థలం మాజీ ఎంపీపీ గొర్లె పరిమళ కోరారు. కొయ్యాం పంచాయతీలో మంగళవారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఇంటింటికీ వెళ్లి వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలను వివరించారు. సంక్షేమ పథకాల అమలు, అభివృద్ధి జరగాలంటే ముఖ్యమంత్రిగా జగన్‌మోహన్‌రెడ్డి మళ్లీ కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పీఏసీఎస్ అధ్యక్షుడు సనపల నారాయణరావు, నాయకులు మూగి శ్రీరాములు, నక్క కృష్ణమూర్తి, స్థానిక సర్పంచ్ జీరు వెంకటమ్మ, గుండ భాగ్యశ్రీ, జీరు రామారావు, మజ్జి జగదీష్, బోర సాయిరాం రెడ్డి పాల్గొన్నారు.